# అనాధ శరణాలయు నిర్వాహకుడి దాష్టీకం





**చౌడేపల్లి,చిత్తూరు ఎక్స్ ప్రెస్, డిసెంబర్ 18:**
చౌడేపల్లిమండలం పంచాయతీ కేంద్రం పుదిపట్లలో సంజోత్ అనే ఆశ్రమాన్ని నిరంజన్రెడ్డి అనే అతను నడుపుతున్నా డు. కుటుంబంలోని తల్లిదండ్రులు,ఎవరో ఒకరిని కోల్పోయిన వ్యక్తుల పిల్లలు, చదు వుకొనే స్థోమత లేని పిల్లలు ఈ ఆశ్రమం లోకి చేరదీస్తున్నారు.ఈక్రమంలో చిత్తూరు సంతపేటకు చెందిన ప్రకాష్ కుమారుడు ఆదిత్య(13) ఇదే ఆశ్రమంలో వున్నాడు. ఇక్కడే వుంటూ వుదిపట్ల ఉన్నతపాఠశా లలో 8వ తరగతి చదువుతున్నాడు. గత రెండు రోజులుగా బాలుడు పాఠశాలకు రాకపోవడంతో ప్రధానోపాధ్యాయురాలు పద్మజ ఆరా తీసింది. నిర్వాహకుడు నిరంజన్రెడ్డిని మా ప్రతినిధి చరవాణిలో విచారించే ప్రయత్నం చేయగా అతని నుంచి దురుసుగా సమాధానం రావడం తో జరిగిన ఉదంతం బయటకు వచ్చింది. ఆశ్రమంలో ఆనాధ పిల్లలచేత పశువులు, కోళ్ళను మేపించడం,వాటి వ్యర్థపదార్థాల ను ఊడిపించడం వంటి కార్యక్రమాలను చేయిస్తున్నాడనీ, పిల్లలు ఒప్పుకోకుంటే దారుణంగా బాదుతున్నాడని ఆదిత్య సామాజిక మాద్యమం ద్వారా వివరించా డు. తనను కోళ్ళవ్యర్థ పదార్థాలు తీయ లేదని చితకొట్టాడనీ, చెయ్యి అడ్డు పెడితే పగిలేలా ఇనుప ఊచతో కొట్టగా భరించ లేక పారిపోయి వచ్చేశానని మాధ్యమం లో తెలిపాడు. తాను వేసుకొన్ని నిక్కరు తోనే సొంత గ్రామానికి చేరుకొన్నానని తెలిపాడు. తనతోపాటు అక్కడున్న పిల్ల లకు ఇదే పరిస్థితి వుందనీ, వారందరినీ ఆదుకోవాలని వాట్సాఫ్ ద్వారా సమాచా రాన్ని వ్యక్త పరచాడు. సంబంధిత అధికా రులు చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు. ఈ విషయం తెలిసిన ఐసి డియస్, సిడబ్యూసి అధికారులు విచారణ చేపట్టారు. ఈ విషయం పైన బాదితుడి తల్లి సుదా ఇచ్చిన పిర్యాదు పైన చౌడేపల్లి పోలీసులు కేసు నమోదు చేసినట్లు ఎస్సై నాగేశ్వరావు తెలిపారు.

## ఎం.కే.పురం గ్రామంలో
# హెల్మెట్ అవగాహన కార్యక్రమం



**శాంతిపురం, చిత్తూరు ఎక్స్ ప్రెస్, డిసెంబర్18:**
కుప్పం నియోజకవర్గం శాంతిపురం మండలం, ఎం.కే.పురం గ్రామంలో రాళ్ళ బూదుగూరు పోలీస్ స్టేషన్ ఎస్ఐ, ఐ.నరేష్ ఆధ్వర్యంలో రోడ్డు భద్రతపై, ముఖ్యంగా ద్విచక్ర వాహనాలు నడిపేటప్పుడు హెల్మెట్ ధరించడం యొక్క ప్రాముఖ్యతపై అవగాహన కార్యక్రమం నిర్వహిం చారు. కార్యక్రమంలో పీఎంకే ఉడా చైర్మెన్ డా.బి.ఆర్. సురేష్ బాబు ముఖ్య అతిగా పాల్గొని, ప్రసంగిస్తూ హెల్మెట్ వలన ప్రాణరక్షణ సాధ్యమవుతుందని, రోడ్డు ప్రమాదాలు, సురక్షిత డ్రైవింగ్ విధానాలపై ప్రజలకు వివరించి, ద్విచక్ర వాహనం నడిపే ప్రతి వ్యక్తి తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, మద్యం సేవించి వాహనం నడపరాదని, ట్రాఫిక్ నిబంధనలు, వేగ పరి మితులను ఖచ్చితంగా పాటించాలని సూచించారు. అనంతరం ఎస్.ఐ. నరేష్ మాట్లాడుతూ, హెల్మెంట్ ఒక ఎంపిక కాదు– ప్రాణ రక్షణ, రోడ్డు భద్రత కేవలం ప్రభుత్వం బాధ్యతే కాదు ప్రతి పౌరుడి భాద్యత, మన ప్రాణ భద్రత మన చేతుల్లోనే ఉంది కావున సురక్షితంగా ప్రయా నిధాము అని వాహన దారులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగు దేశంపార్టీ అధ్యక్షుడు ఎన్. ఉదయ్ కుమార్,నేతలు కన్నన్, గోపాల్,సర్పంచ్ జనీ, చంద్ర, అనసూయ, రాజేంద్ర, గ్రామస్తులు, పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## పెనుమూరులో ఇంటర్ విద్యార్థిని
# అదృశ్యం– కేసు నమోదు

**పెనుమూరు, చిత్తూరు ఎక్స్‌ప్రెస్ డిసెంబర్ 18:**
పెనుమూరు మండలం, గుడ్యానంపల్లి పంచాయతీ, కండిగ గ్రామానికి చెందిన 16 ఏళ్ల ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం విద్యార్థిని అదృశ్యమైన ఘటన స్థానికంగా కలకలం రేపు తోంది. సదరు విద్యార్థిని తిరుమల ఆదర్శ కళాశాల, పెనుమూరులో ఇంటర్ మొదటి సంవ త్సరం చదువుతోంది. డిసెంబర్ 17 ఉదయం 9:00 గంటలకు ఇంటి నుంచి కళాశాలకు బయలుదేరిన ఆమె అనంత రం ఇంటికి తిరిగి రాలేదు. ఈ ఘటనపై కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.విద్యార్థిని ఆచూకీ కోసం పోలీసులు అన్ని కోణాల్లో విచారణ చేపట్టి, గాలింపు చర్యలు కొనసాగిస్తున్నారు.

## మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డిని కలిసిన
# మాజీ ఎమ్మెల్యే చింతల



**పీలేరు, చిత్తూరు ఎక్స్ ప్రెస్, డిసెంబర్ 18:**
అన్నమయ్యజిల్లా పీలేరు కోటి సంతకాల సేకర ణలో భాగంగా తాడేపల్లిలో మాజీ సీఎం జగన్ మోహన్‌రెడ్డిని మాజీ ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి, కలిశారు. ఈ సందర్భంగా పార్టీకి కష్టపడండి పార్టీ కోసం కష్టపడ్డ వారికి భవిష్య త్తు ఉంటుందన్నారు. రాబోవు కాలం లో ప్రజల తరఫున పోరాడడానికి సిద్ధంగా ఉండాలని కోరారు.

## అంగన్వాడీ కార్యకర్తలకు
# 5జి స్మార్ట్ ఫోన్‌లు పంపిణీ



**పీలేరు, చిత్తూరు ఎక్స్ ప్రెస్, డిసెంబర్ 18:**
అన్నమయ్యజిల్లా పీలేరు క్షేత్రస్థాయిలో రిపోర్టింగ్ వేగవంతం కావడానికి అంగన్వాడీ కార్యకర్త లకు ఏఎంసీ చైర్మన్ పురం రామమూర్తి కూటమి శ్రేణులతో కలిసి పంచాయతీ కార్యాలయం లో 5జి స్మార్ట్ మొబైల్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో పనిచేస్తున్న అంగన్వాడీ కార్యకర్తలు గర్భిణీ స్త్రీలు, బిడ్డలకు పాలిచ్చే తల్లులు, పిల్ల లకు మెరుగైన సేవలు అందిస్తూ సంబంధిత అధికారులకు సమాచారం ఇవ్వడానికి అంగ న్వాడీ కార్యకర్తలకు ప్రభుత్వం అందించిన 5జి స్మార్ట్ మొబైల్స్ అవసరమని తెలిపారు. సిడిఎ ఓ రాజమ్మ ఆధ్వర్యంలో మహిళా శిశు సంక్షేమ శాఖలో పనిచేస్తున్న అంగన్వాడి కార్యకర్తలు 223మంది మహిళలకు మొబైల్స్ పంపిణీ చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పీలేరు టిడిపి మండల ప్రధాన కార్యదర్శి పసుపులేటి లక్ష్మీకర, జనసేన పార్టీ ఉమ్మడి చిత్తూరు జిల్లా కార్యదర్శి కలప రవి, టిడిపి ప్రముఖ నేత పోలిశెట్టి సురేంద్ర,మార్కెట్ యార్డ్ డైరెక్టర్ గోళ్ళ కిషోర్ నాయుడు, జనసేన మండల అధ్యక్షులు మోహన్ కృష్ణ,రెడ్డి ముని, రాజేష్, ధనశేఖర, సురేష్, తదితరులు పాల్గొన్నారు.

# గుర్తు తెలియుని వ్యక్తి రైలు కిందపడి యువకుడు మృతి

**కుప్పం, చిత్తూరు ఎక్స్ ప్రెస్,డిసెంబర్ 18:**
కుప్పం రైల్వే స్టేషన్ సమీపంలో గుర్తుతెలియని యువకుడు రైలు కిందపడి మృతి చెందాడు. సుమారు 25 ఏళ్ల వయస్సు ఉన్న యువకుడి మృతదేహాన్ని కనుగొన్న స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. రైల్వే పోలీసులు మృతదేహాన్ని పోస్ట్‌మార్టం కోసం కుప్పం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి, కేసు నమోదు చేశారు. మృతుడి వివరాలు తెలిసినవారు రైల్వే పోలీస్ స్టేషన్‌ను సంప్రదించాలని సూచించారు. యువకుడి గుర్తింపు, మరణానికి కారణాలపై దర్యా ప్తు జరుగుతోంది.

## ప్రతి అంగనవాడి టీచర్‌కు
# రెండు సెంట్లు ఇంటి స్థలాలు ఇస్తాం

**ప్రభుత్వ విప్పు ఎమ్మెల్యే డాక్టర్ థామస్**
**గంగాధర్ నెల్లూరు కార్వేటినగరం ఐసిడిఎస్ కేంద్రంలో ఉన్న 407 మంది అంగనవాడి టీచర్లుకి ఫైవ్ జి మొబైల్స్ పంపిణీ**



**గంగాధర నెల్లూరు, చిత్తూరు, ఎక్స్ ప్రెస్, డిసెంబర్ 18:**
గంగాధర్ నెల్లూరు మండలం అంగన్వాడి ఐసిడిఎస్ అలాగే కార్వేటి నగరం మండలం ఐసిడిఎస్ కేంద్రంలో పనిచేసే 407 మంది అంగన్వాడీ టీచర్లకు ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే డాక్టర్ థామస్ 5జి మొబైల్‌లను అంగన్వాడి టీచర్లకు పంపిణీ చేశారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్ట ర్ థామస్ మాట్లాడుతూ తెలుగుదేశం ప్రభుత్వంలో అంగన్వాడి టీచర్ల సమస్యలను పరిష్కరిస్తూ వారికి జీతాలను పెంచుతూ వారి డిమాండ్లను పరిష్కరిస్తున్నాయని తెలిపారు అలాగే అంగ న్వాడి టీచర్లకు ఇంటి స్థలాలు లేకుండా ఇబ్బంది పడుతున్నామని ఎమ్మెల్యే డాక్టర్ రామ్ దృష్టికి అంగన్వాడీ టీచర్లు తెలియజేయడంతో వెంటనే ప్రతి అంగన్వాడీ టీచర్‌కు రెండు సెంట్లు ఇంటి స్థలాలు ఇప్పిస్తామని అంగన్వాడీ టీచర్లకు ఎమ్మెల్యే డాక్టర్ థామస్ హామీ ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో సిడిపిఓ పద్మ సునంద, పెనుమూరు మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ అరుల్ నాదన్ టిడిపి మహిళా నాయకురాలు వైవి రాజేశ్వరి మండల పార్టీ అధ్యక్షుడు స్వామి దాస్, మండల ప్రధాన కార్యదర్శి కోదండరెడ్డి, పిఎసిఎస్ అధ్యక్షులు మోహన్‌నాయుడు వెదురు కుప్పం పిఎసిఎస్ అధ్యక్షులు సుధాకర్ రెడ్డి సాఫ్ట్వేర్ బాలు, టిడిపి యువనాయకుడు హరీష్ యాదవ్, బుల్లెట్ రాజా, బుజ్జి బాబు, శివ, టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యా ప్రమాణాలపై
# జిల్లా విద్యాశాఖ అధికారి ఆకస్మిక తనిఖీ



**పెనుమూరు, చిత్తూరు ఎక్స్‌ప్రెస్, 18:**
పెనుమూరు మండలంలో విద్యా ప్రమాణాలను మెరుగుపర్చే దిశగా జిల్లా విద్యాశాఖ అధికారి విస్తృత పర్యటన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ఉగ్రణంపల్లి, మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలు, అలాగే మండల విద్యాశాఖ అధికారి కార్యాలయం – పెనుమూరును సందర్శించారు.పర్యటనలో భాగంగా పదవ తరగతి విద్యార్థుల విద్యా స్థాయిని ప్రత్యక్షంగా పరిశీలించారు. ముఖ్యంగా ఆంగ్ల భాషలో లేఖ రాయడంలో విద్యా ర్థుల నైపుణ్యాలను పరీక్షించారు. అదేవిధంగా ఉన్నత తరగతుల్లో నిర్వహించిన భౌతిక శాస్త్రం స్లిప్ పరీక్షల మూల్యాంకనాన్ని పరిశీలించి, ఉపాధ్యాయులకు సూచనలు ఇచ్చారు.పదవ తరగతి వంద రోజుల కార్యాచరణ ప్రణాళిక అమలుపై సమీక్ష నిర్వహించి, స్లిప్ పరీక్షల పత్రాల విలువ చేయడాన్ని ధృవీకరించారు. ప్రాథమిక పాఠశాలల్లో తరగతి స్థాయి మౌలిక విద్యా నైపుణ్యాల అభివృద్ధి కార్యక్రమం అమలును పర్యవేక్షించి, విద్యార్థుల ప్రాథమిక నైపుణ్యాలు బలపడేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.ఈ సందర్భంగా విద్యా వనరుల సమన్వయకర్తలు, మండ ల విద్యాశాఖ అధికారులు తమ పనితీరు సూచికలను తప్పనిసరిగా పాటిస్తూ ఫలితాలపై దృష్టి పెట్టాలని ఆదేశించారు. విద్యార్థుల అభ్యాసంలో నాణ్యతే లక్ష్యంగా పనిచేయాలని స్పష్టం చేశా రు. ఈ తనిఖీ కార్యక్రమంలో పెనుమూరు మండల విద్యాశాఖ అధికారి భాస్కరనాయుడు పాల్గొని, పాఠశాలల పనితీరు, ఉపాధ్యాయుల పాత్ర, పరీక్షల నిర్వహణపై వివరించారు.ఈ పర్యటన విద్యాశాఖలో చురుకుదనాన్ని పెంచి, విద్యార్థుల ఫలితాల మెరుగుదలకు దోహదపడు తుందని విద్యావర్గాలు భావిస్తున్నాయి.

# హెల్మెట్ ధరించండి ప్రాణాలు రక్షించుకోండి



**గంగవరం, చిత్తూరు ఎక్స్ ప్రెస్, డిసెంబర్ 18:**
పలమనేరు నియోజకవర్గం గంగవరం మండలం గుండు బావి దగ్గర ద్విచక్ర వాహనదారులను నిలిపి హెల్మెట్ ధరించండి మీ ప్రాణాలు కాపాడుకోండి అంటూ ద్విచక్ర వాహనదారులకు తెలిపారు. పోలీసులు మేము పట్టుకుంటే మాకు ఫైన్ కట్టి వెళ్ళిపోతారు. అదే రోడ్డుపైన ఆక్సిడెంట్ జరిగిందంటే హాస్పిటల్ ఖర్చు 7.8 లక్షలు దాకా పెట్టాల్సి రావచ్చు ఒక్కోసారి ప్రాణం కూడా ప్రాణం పోయే పరిస్థితి ఉంది. అదే హెల్మెట్ ధరిస్తే ఎటువంటి అపాయంలో నుంచి కూడా ప్రాణాల రక్షించుకోవచ్చునని గంగవరం, సీ.ఐ. ప్రసాద్. ద్విచక్ర వాహనదారులకు అవగాహన కల్పించారు.

## 16వ వార్డులో లింకు రోడ్డు పరిశీలించిన
# ప్రభుత్వ విప్ ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్



**కుప్పం, చిత్తూరు ఎక్స్ ప్రెస్, డిసెంబర్ 18:**
రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆశీస్సులతో, ప్రభుత్వ విప్ ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ ఆధ్వర్యంలో కుప్పం పట్టణం పరిధిలోని 16వ వార్డులో లింకు రోడ్డు పరిశీలించారు. టిడిపి నాయకులు స్థానిక టిడిపి పార్టీ కుటుంబ సభ్యులతో కలిసి రోడ్డు అభివృద్ధి పనులను పరిశీలించిన నాయకులు, ప్రజల సౌకర్యార్థం మరిన్ని సదుపాయాలు కల్పించాలని సూచిం చారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేతృత్వంలో కుప్పం ప్రాంతంలో అందరికీ అవసరమైన సౌకర్యాలు అందుబాటులోకి వస్తాయని తెలిపారు. ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు ప్రజలకు చేరేలా కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ శ్రీనివాసరావు, టిడిపి నాయకులు ఆర్ఆర్ రవి, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ జిందాము, ఎల్లప్ప, ఆర్ముగం, మంజునాథ్, టిడిపి నాయకులు తదితరు లు పాల్గొన్నారు.

# కుప్పం రెస్కో నూతన ఎండి ఎవరు

## డిఈ హిమత్ సాగర్ కు అవకాశం లభిస్తుందా?
## ఎస్పీడీసీఎల్ నుంచి కొత్తవారిని నియమిస్తారా




**కుప్పం, చిత్తూరు ఎక్స్ ప్రెస్, డిసెంబర్ 18:**
కుప్పం రెస్కో ప్రస్తుత ఎండి సోమశేఖర్ పదవీకాలం ముగి యనుంది. ఇప్పటికే సోమశేఖ ర్ ఆరు నెలలు ఆయన పదవీ కాలాన్ని పొడగిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ప్రభుత్వం పొడగించిన కాలం కూడా పూర్తికావస్తోంది. ఇప్పుడు తాజాగా ఎండి నియామకం తెరపైకి వచ్చింది. మరోసారి ప్రభుత్వం తనకే అవకాశం వస్తుందని సోమశేఖర్ ప్రభుత్వ ఆదేశాల కోసం ఎదురుచూస్తున్నట్లు సమాచారం. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఎస్పీడీసీఎల్ ఉద్యోగిగా ఉన్న సోమశేఖర్ను రెస్కో ఎండిగా నియమించింది. తొలిసారి ఈ ఏడాది మే 30న ఆయన పదవీ కాలం పూర్తి కావడంతో ప్రభుత్వం మరో ఆరు నెలలకు అవకాశం కల్పించింది. రెస్కో వినియో గదారుల సమస్యలు తెలియజేయాలంటే ఎండి, చైర్మన్ పరిధిలో ఉంటాయి కాబట్టి వెంటనే నూతన ఎండిని నియమించాలని వినియోగదారులు కోరుతున్నారు. రెస్కోలో విధులు నిర్వహి స్తున్న డిఈ హిమ్మత్ సాగర్‌కు ఎండి పదవి దక్కుతుందని ప్రచారం సాగుతోంది. ఈ క్రమంలో రాష్ట్ర ప్రభుత్వం ఏపీ ఎస్పీడీసీఎల్ నుంచి నూతన ఎండిని నియమిస్తారా లేక డీఈగా పని చేస్తున్న హిమ్మత్ సాగరకు అవకాశం కల్పిస్తారా అనే విషయం త్వరలోనే తేల నుంది. రెస్కో వినియోగదారుల సమస్యలను పరిష్కరించేందుకు పాలనాపరమైన ఇబ్బందులను తొలగిం చేందుకు వెంటనే నూతన ఎండిని నియమించి రెస్కో పటిష్టతకు కృషి చేయాలని వినియోగ దారులు ప్రభుత్వానికి విన్నవిస్తున్నారు.

# రామకుప్పం మండల ప్రజా పరిషత్ సర్వసభ్య సమావేశం.




**కుప్పం, చిత్తూరు ఎక్స్ ప్రెస్, డిసెంబర్ 18:**
రామకుప్పం మండల పరిషత్ సమావేశ మందిరంలో గురువారం ప్రభుత్వ విప్ ఎమ్మెల్సీ కంచ ర్ల శ్రీకాంత్, ఏపీఎస్ఆర్టీసీ వైస్ చైర్మన్ పిఎస్ మునిరత్నం, ఆధ్వర్యంలో మండల ప్రజాపరిషత్ సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో వారు మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభు త్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల అమలుపై చర్చించడం జరిగింది. కుప్పం నియోజక వర్గ గ్రామాల్లో కోట్లాది రూపాయల వ్యయంతో చేపడుతున్న పలు అభివృద్ధి పనులను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు స్థానిక ప్రజాప్రతినిధులు, సచివాలయ సిబ్బంది, అధికారులు సమన్వ యంతో పనిచేయాలని ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు ప్రభు త్వం పెద్దపీట వేస్తోందని, ప్రజలకు అవసరమైన కనీస వసతులు అందించడంలో స్థానిక సంస్థ లు చురుకుగా వ్యవహరించాలని సమావేశంలో సూచించాను. ఈ కార్యక్రమంలో టిటిడి బోర్డు మెంబర్ వైద్యం శాంతరం, టిడిపి నాయకులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

